# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే తనయుడు విజిత్‌రావు



మంచిర్యాలలోని మున్సిపల్ ఆఫీస్ ఏరియాలో ప్రచారం చేస్తున్న విజిత్‌రావు

మంచిర్యాలటౌన్, అక్టోబర్ 28: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ యూత్ నాయకుడు, ఎమ్మెల్యే తనయుడు నడిపెల్లి విజిత్‌రావు అన్నారు. శనివారం మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 34వ వార్డు మున్సిపల్ ఆఫీస్ ఏరియాలో ఆయన ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకూ వివరిస్తూ ముందుకు వెళ్లారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ఇతర రాష్ట్రాల నాయకులు, అధికారులు ఆదర్శంగా తీసుకుంటున్నారని తెలిపారు. ఇక్కడి ప్రతిపక్షాలు మాత్రం అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, విమర్శలకు దిగుతున్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్లు, రైతు బీమా, రైతు బంధు, కులవృత్తుల వారికి రుణాలు, దళితబంధు, కేసీఆర్ కిట్, తదితర పథకాలు అమలు అవుతున్నాయని చెప్పారు. ఇతర పార్టీలకు ఓటు వేస్తే మీరు కష్టాల్లో పడినట్లేనని, కరెంటు, నీళ్లు ఇవ్వరని, పథకాలన్నింటినీ బంద్ చేస్తారని తెలిపారు. అందుచేతనే ప్రజలంతా ఆలోచించి బీఆర్ఎస్‌కే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎన్నికల సమయంలో వేరు పార్టీల నాయకులు మీ దగ్గరకు వచ్చి అబద్ధాలు మాట్లాడుతారని, అంతకుముందు 60 ఏండ్లు పాలించిన మీరు ఏం చేశారని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాదెసత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ, వార్డు కౌన్సిలర్ మాదంశెట్టి సత్యనారాయణ, ప్రకాశ్‌నాయక్, సురేశ్‌బల్దవా, నాయకులు గరిగంటి సరోజ, పల్లపు తిరుపతి, చంద్రశేఖర్ హండే, ఎర్రం తిరుపతి, కార్కూరి చంద్రమౌళి, సుధీర్, బొలిశెట్టి రాజన్న, శ్రీపతివాసు, రాజ్‌కుమార్, సాగర్‌యాదవ్, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

## మ్యూజిక్ బ్యాండ్ ప్రదర్శన

హాజీపూర్, అక్టోబర్ 28 : పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం మండలంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద 13వ గుడిపేటలోని ప్రత్యేక పోలీస్ బెటాలియన్ బ్యాండ్ కళాకారులతో బ్యాండ్ మ్యూజిక్ ప్రదర్శనను నిర్వహించారు. అనంతరం కళాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బటాలియన్ కమాండెంట్ సయ్యద్ జమీల్ బాషా, అసిస్టెంట్ కమాండెంట్ చౌహాన్, ఆర్ఐలు కుమార స్వామి, శ్రీనివాస్, మారుతి, గోపి, రవితో పాటు బ్యాండ్ మేళం కళాకారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మ్యూజిక్ బ్యాండ్ ప్రదర్శన ఇస్తున్న బెటాలియన్ కళాకారులు

## గూడెంలో ఘనంగా పౌర్ణమి జాతర

- స్వామివారిని దర్శించుకుంటున్న కలెక్టర్ దంపతులు





దర్శనం కోసం వచ్చిన భక్తులు, పూజలు చేస్తున్న కలెక్టర్ దంపతులు

దండేపల్లి, అక్టోబర్28: దండేపల్లి మండలంలోని గూడెం శ్రీసత్యనారాయణ స్వామి ఆలయంలో శనివారం ఆశ్వయుజ పౌర్ణమి జాతర ఘనంగా జరిగింది. ఆలయానికి వచ్చిన జిల్లా కలెక్టర్ సంతోష్ దంపతులకు ఘన స్వాగతం పలికారు.అనంతరం అర్చకులు ఆశీర్వచనాలు అందించి, తీర్థ ప్రసాదాలు స్వామివారి చిత్రపటం అందించారు. జిల్లా నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సమీప గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం గుట్టపై సత్యనారాయణ స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు కుంకుమ పూజలు చేశారు. పలువురు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నోముకున్నారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దీంతో ఆలయ ప్రాంగణం భకులతో సందడిగా మారింది.అర్చకులు ఆశీర్వచనాలు అందించి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, రెనోవేషన్ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు, సిబ్బంది ఉన్నారు.

## గూడెం ఆలయం మూసివేత



ఆలయాన్ని మూసివేస్తున్న సిబ్బంది, అధికారులు

దండేపల్లి, అక్టోబర్25: చంద్రగ్రహణం సంభవించనుండడంతో మండలంలోని గూడెం సత్యనారాయణస్వామి ఆలయాన్ని శనివారం మధ్యాహ్నం 3 గంటలకు మూసివేశారు. స్వామి వారికి అభిషేకం, హారతి, మంత్రపుష్పంతో పూజలు ముగించారు. అనంతరం ద్వార బంధనం చేయించారు. గ్రహణం వీడిన తరువాత తిరిగి ఆదివారం ఉదయం 8 గంటలకు సంప్రోక్షణ, అభిషేకం అనంతరం భక్తులకు దర్శనం కల్పిస్తామని ఆలయ ఈవో శ్రీనివాస్ తెలిపారు.

## ఘనంగా కుమ్రం భీం వర్ధంతి



కుమ్రం భీం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

లక్షెట్టిపేట, అక్టోబర్ 28 : ఆదివాసీ సంఘం ఆధ్వర్యంలో కుమ్రం భీం వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ చౌరస్తాలో కుమ్రం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సురేశ్ నాయక్‌తో పాటు ఆదివాసీ సంఘం సభ్యులు వివిధ పార్టీల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వాల్మీకి జయంతి



వాల్మీకి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

దండేపల్లి, అక్టోబర్28: దండేపల్లి మండల కేంద్రంలో వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో ఆదికవి మహర్షి వాల్మీకి జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘం నాయకులు బొమ్మెన లక్ష్మీరాజం, మల్లేశ్, మహేశ్, రాజన్న, లచ్చన్న, రామన్న, నారాయణ, గంగన్న, గోపి, అంజన్న, ప్రవీణ్, ముష్కె కార్తీక్, శ్రావణ్, సిద్ధు, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరు కావాలి

దండేపల్లి, అక్టోబర్28: విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని దండేపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం బీసగాని శంకర్‌గౌడ్ అన్నారు. దండేపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. పదవతరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఉత్తమ ఫలితాలకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ ఎనగందుల సత్యం, ఉపాధ్యాయులున్నారు.

## ఉట్నూర్ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



తిమ్మాపూర్ నుంచి ఉట్నూర్‌లో బీఆర్ఎస్ బహిరంగ సభకు తరలివెళ్తున్న నాయకులు, కార్యకర్తలు

జన్నారం, అక్టోబర్ 28 : ఉట్నూర్ పట్టణంలో శనివారం మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు దాదాపు 5 వేల మంది వాహనాల్లో తరలివెళ్లారు. 'జై బీఆర్ఎస్ జై కేసీఆర్' నినాదాలు చేస్తూ తరలివెళ్లారు. బీఆర్ఎస్ అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, ఎంపీపీ మాదాడి సరోజన, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సీపతి బుచ్చన్న, వైస్ ఎంపీపీ సుతారి వినయ్, కోఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ సిటిమల భరత్‌కుమార్, జాడి గంగాధర్, జక్కు భూమేశ్, చంద్రయ్య, నైనాల తిరుపతి, కార్యకర్తలు, తరలివెళ్లారు.

## హన్మాన్ చాలీసా పారాయణ రథయాత్ర



రథానికి మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

హాజీపూర్, అక్టోబర్ 28 : తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీ హనుమాన్ దీక్ష పీఠం ఆధ్వర్వంలో కొనసాగుతున్న కోటి శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం రథ యాత్ర శనివారం మండలంలోని అనంతశ్రీ కాలనీకి చేరుకున్నది. ఈ సందర్భంగా కాలనీ మహిళలు రథానికి మంగళ హారతులతో స్వాగతం పలికారు. అఖిల భారత హనుమాన్ దీక్ష పీఠం శ్రీ దుర్గా ప్రసాద్ స్వామిజీ పర్యవేక్షణలో కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞంలో భాగంగా ఆదివారం అనంత శ్రీ కాలనీలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శ్రీనివాస కల్యాణం, హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గుమ్మి రమేశ్ రెడ్డి–ప్రదీప దంపతులు తెలిపారు. అనంతరం అన్నదానం చేయనున్నట్లు తెలిపారు.

## 'రెడీమిక్స్'ను తొలగించాలి

మంచిర్యాలటౌన్, అక్టోబర్ 28: మంచిర్యాల పట్టణంలోని అండాళమ్మకాలనీలోని వీరాంజనేయ రెడీమిక్స్ ప్లాంటును తొలగించాలని కోరుతూ ఆ కాలనీ వాసులు శనివారం మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. ఈ ప్లాంటు వలన దుమ్ము, ధూళి, శబ్ధాలతో ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పీ వెంకటేశ్వర్లు, బీ కిషన్, సమ్మయ్య, సాయిలు, లక్ష్మయ్య, శంకర్, తదితరులు ఉన్నారు.


**PUBLIC NOTICE**

1) The General Public are hereby informed that Sri Billa Mallaiah S/o Late. Rajaiah, R/o H.No.12-371/2, Gouthaminagar, Mancherial Dist.,-504209. T.S. and A.Ravinder S/o Ramaiah R/o Mancherial Dist., T.S. are absolute owners and possessors of land in Sy.No.182,149,145, 144,151, 153, 148, 158, 181,180,179,177,142 and 183 for the total extent of Ac.23 Gts, situated at Gudipeta, Hajipur, Mancherial Dist., T.S.

2) That the Sri.Ponnoju Ashok S/o Sundara Murthy R/o H.No.2-2-470, Raghavendra Residency, Kishanpura, Hanamkonda, Warangal-506001.T.S. was entered in an Agreement of Development dt. 07-05-2019 which is un-registered with Sri Billa Mallaiah S/o Late. Rajaiah, R/o H.No.12-371/2, Gouthaminagar, Mancherial Dist.-504209. T.S. and A.Ravinder S/o Ramaiah R/o Mancherial Dist., T.S. to develop the Agricultural land in Sy. No.182,149,145,144, 151, 153,148,158,181,180,179,177,142 and 183 for the total extent of Ac.23 Gts, situated at Gudipeta, Hajipur, Mancherial Dist., T.S. But the said Sri. Ponnoju Ashok was failed to do the development within the stipulated period. So the owners of the said land Sri.Billa Mallaiah and A.Ravinder hereby declares and informs that the said Agreement of Development dt.07-05-2019 stands cancelled and any act or deed done or any document executed and registered by Ponnoju Ashok by using the said Agreement of development, shall be null and void in law.

General Public are hereby informed that any transactions, whatsoever with respect to the said property by using the Agreement of development dt.07-05-2019 in respect to the Agricultural land in Sy. No.182,149,145,144, 151,153,148,158,181,180, 179,177,142 and 183 for the total extent of Ac.23 Gts, situated at Gudipeta, Hajipur, Mancherial Dist., T.S.executed by Ponnoju Ashok, shall be illegal, void and persons involved shall be liable for consequences under Civil and Criminal Law.

**Sd/- MANNE VENUGOPAL, Advocate**
O/o 16-1-18/10, LIC Bus Stop,
Saidabad, Hyderabad. 500569.T.S.
Mobile No.9346408034